కదిలొచ్చిన 'గులాబీ దండు'

ర్యాలీకి తరలివచ్చిన అశేష జనవాహిని

మాట్టాడుతున్న ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి

కందాళ ప్రచారంలో అడుగడుగునా నీరాజనం
దరువేసి, చిందేసిన దానవాయిగూడెం ప్రజానీకం
జన సంద్రంతో కిక్కిరిసిన రామన్నపేట కాలనీలు

ఖమ్మం రూరల్, అక్టోబర్ 5 : ఎన్నికల పర్యటనలో భాగంగా నగర పరిధిలోని 59, 60వ డివిజన్లకు ఎమ్మెల్యే కందాళ వచ్చిన సందర్భంగా గులాబీ దండు కదిలొచ్చింది. కందాళకు అడుగడుగునా దానవాయిగూడెం ప్రజలు నీరాజనాలు పలికారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్‌తో కలిసి దానావాయిగూడెం చేరుకున్న ఎమ్మెల్యేకు కాలనీ ఆరంభం నుంచి చివర వరకు మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఘనస్వాగతం పలికారు. సుమారు 3గంటల పాటు ఎమ్మెల్యే కందాళ రోడ్‌షో నిర్వహించారు. అనేక సెంటర్లలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. దానావాయిగూడెం, రామన్నపేట కాలనీలు నాకు జంటనగరాలతో సమానమని, గడిచిన ఐదేండ్లలో ఈ కాలనీలను నేను, నా కుటుంబ సభ్యులు సైతం అనేక మార్లు పర్యటించినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ అంటేనే పేద ప్రజల పక్షపాతి అని, ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఏ ఒక్క కుటుంబం, కనీసం కాలనీల గూర్చి కనీస అవగాహన లేని నాయకులు సైతం ఇప్పుడు వచ్చి మాయమాటలు చెబుతున్నారని, వారి మాటలు నమ్మవద్దని అన్నారు. నిత్యం మీ కష్ట సుఖాల్లో పాలు పంచుకునే వ్యక్తి ఎవరు.. ఎన్నికలు రాగానే కనపడే పార్టీ ఏది అని ఆలోచన చేయాలన్నారు. కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీ అందించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బట్టపోతుల లలిత, బద్దె నిరంజన్, సుడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి, బట్టపోతుల సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే కందాళ ప్రచార షెడ్యూల్

కూసుమంచి, నవంబర్ 5: పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సోమవారం నియోజకవర్గ పరిధిలోని కూసుమంచి మండలంలో 11 గ్రామాల్లో పర్యటించనున్నారు. ఉదయం 8 గంటలకు మల్లేపల్లి, 9 గంటలకు జక్కేపల్లి కాలనీ, 10 గంటలకు జక్కేపల్లి, 11 గంటలకు భగవాన్‌తండా, 11.30 గంటలకు హీరామాన్‌తండా, 12 గంటలకు బురేనిగుట్టతండా, సాయంత్రం 5 గంటలకు కొత్తూరు, 6 గంటలకు ఎర్రగడ్డ తండా, 7 గంటలకు దుబ్బతండా, 7.45 నర్సిహులగూడెం, 8.30 గంటలకు నానుతండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. కందాళ పర్యటనను విజయవంతం చేయాలని, ఇన్‌చార్జులు ఎస్ ఉపేందర్‌రెడ్డి, మనోహర్ రెడ్డి, ఆత్మ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి, జడ్పీటీసీ ఇంటూరి బేబీ, ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, రైతుబంధు సమితి అధ్యక్షుడు బాణోత్ రాంకుమార్, మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, కార్యదర్శి ఆసిఫ్ కోరారు.

పిండిప్రోలులో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

పిండిప్రోలులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కందాళ దీప్తిరెడ్డి

తిరుమలాయపాలెం, నవంబర్ 5: మండలంలోని పిండిప్రోలులో ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కూతురు దీప్తిరెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లో వివిధ రకాల దుకాణాల్లో ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని అన్ని వీధుల్లో ఇంటింటా తిరుగుతూ ఓటర్లను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. చర్చిలను సందర్శించి క్రైస్తవులను ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు, ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్ష,కార్యదర్శులు పరికపల్లి చంద్రశేఖర్, పసలాది ముత్తయ్య, నాయకులు దూదిమెట్ల శ్రీను, చామకూరి వెంకటేశ్వర్లు, ఐలపొంగు వెంకన్న, చామకూరి కిరణ్, సునీల్, యూత్ ప్రెసిడెంట్ పులుగుజ్జు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి ఖో-ఖో జట్టుకు చేగొమ్మ విద్యార్థిని

కూసుమంచి, నవంబర్ 5: రాష్ట్ర స్థాయి ఖో-ఖో జట్టుకు కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామానికి చెందిన విద్యార్థిని వర్ష ఎంపికైంది. ఆదివారం కల్లురులో జరిగిన ఎంపికల్లో వర్ష జిల్లా తరుపు నుంచి ఎంపికైంది. చేగొమ్మ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న వర్ష ఎంపికపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ, ఎంఈఓ రామాచారి అభినందనలు తెలిపారు.

కందాళకు బాసటగా నిలుస్తామన్న దళిత సంఘాలు
దళితబంధు ప్రకటనపై హర్షం

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం

ఎమ్మెల్యే కందాళకు మద్దతు తెలుపుతున్న దళిత సంఘం నాయకులు

కందాళ సమక్షంలో పార్టీలో చేరిన బీజేపీ మోర్చా నాయకులు

ఖమ్మం రూరల్, నవంబర్ 5: ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కందాళ ఉపేందర్‌రెడ్డికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు దళిత సంఘం నాయకులు తెలిపారు. ఆదివారం మండలంలోని సాయి గణేష్‌నగర్‌లో ఉన్న కందాళ క్యాంపు కార్యాలయంలో కందాళను దళిత సంఘం నాయకుడు యాతాకుల భాస్కర్ ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాళకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ.. పాలేరు నియోజకవర్గాన్ని బీఆర్ఎస్ దళితబంధు పథకం ప్రాజెక్టుగా చేర్చడం సంతోషదాయకమని అన్నారు. సీఎం కేసీఆర్ హయాంలోనే దళితులకు సరైన గుర్తింపు లభించిందన్నారు. దేశంలో ఏ నాయకుడు, ఏ ప్రభుత్వం చేయని ఆలోచన చేసిన సీఎం కేసీఆర్ దళితబందు పథకం ప్రవేశపెట్టారని, దీంతో వందలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కలిగిందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మానుకొండ శ్రీను, బోయిన కృష్ణతో పాటు కూసుమంచి, తిరుమలయపాలెం, నేలకొండపల్లి మండలాలకు చెందిన దళితసంఘం నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ మోర్చా నాయకులు

భారతీయ జనతా పార్టీ అనుబంధ దళిత మోర్చా సంఘం నాయకులు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. తిరుమలయపాలెం మండలం హస్నాబాద్ గ్రామానికి చెందిన దళితమోర్చా సంఘం మండల అధ్యక్షుడు యాతాకుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కాసిమల్ల శ్రీకాంత్, మాగి ఉపేందర్, రమేశ్, నరేశ్, జశ్వంత్ తోపాటు మరో 15 కుటుంబాలకు చెందిన నాయకులకు ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా పని చేయాలని, తద్వార పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి మంచి అవకాశాలు కల్పించే విధంగా చూస్తానన్నారు.

నాచేపల్లిలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

కూసుమంచి(నేలకొండపల్లి), నవంబర్ 5: పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన కూతురు దీపికరెడ్డి, పార్టీ నాయకులతో కలిసి మండలంలోని నాచేపల్లిలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా దీపిక మాట్లాడుతూ.. పాలేరు ప్రజలకు అన్నీ సమయాల్లో అందుబాటులో ఉండి వారిలో ఒకడిగా ఉంటున్న కందాళను గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ నంబూరి శాంత, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కూతురు దీపిక

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

PLOT FOR SALE

★Iconic infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవే లలో. ఫోన్: 9154102338.
KMM-NT-320527

HMDA అప్రూవ్డ్ ప్లాట్లు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

WANTED

jobs Apply Now!

★ *హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం॥లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.
NT-320244-All

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.